ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/33/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 26.04.2025 (శనివారం) నుండి 30.04.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 44 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 30 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఇదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ మరియు నిజామాబాద్ జిల్లాలలో అక్కడక్కడ వడగాల్పులు మరియు రాత్రిపూట వేడి వాతావరణం పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్ మరియు కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ వడగాల్పుల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.

రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్ మరియు సంగారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రెండవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల మరియు కరీంనగర్ జిల్లాలలో అక్కడక్కడ రాత్రిపూట వేడి వాతావరణం పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.

రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, కామారెడ్డి మరియు మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

ముడవ రోజు: రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, కామారెడ్డి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నాల్గవ రోజు: రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి మరియు మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

ఐదోవ రోజు: హెచ్చరికలు లేవు

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- వేసవి దుక్కుల వలన భూమిలో నిద్రావస్థలో ఉన్న పంటలపై చీడపీడలు కలిగించే పురుగుల, తెగుళ్ళకు చెందిన వివిధ దశలు భూమిలోనుండి అవి బైటపడి అధిక ఉష్ణోగ్రతలకు చనిపోతాయి. బయదపడిన ప్యూపాలను, గుడ్లను, పక్షులు తిని నాశనం చేస్తాయి ఇలా పలువిధాల మేలు కలగడమే గాక భూమి గుల్లభారి నీటి నిల్వ శక్తి పెరుగుతుంది. అందువల్ల అప్రమత్తంగా ఉండి వేసవి జల్లులను ఆసరా చేసుకొని వేసవి దుక్కులను చేసుకోవాలి.
- పండ్ల తోటలో వేసవి కాలంలో గుంటలు తీసి ఎండకు ఎండ నివ్వాలి. దీనివలన నేలలో ఉన్న పురుగులు వాటి గుడ్లు తెగుళ్ళను కలిగించే శిలీంద్రాలు నశిస్తాయి. ఆ తర్వాత పండ్ల మొక్కలు నాటుకోవటం మంచిది.
- రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను (వరి, మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, జొన్న, ప్రొద్దుతిరుగుడు మరియు నువ్వులు మొదలగు పంటలు) ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.

**వడగళ్ళ వాన కురిసిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు**

- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది.
- మామిడిలో కాయమచ్చ తెగులు గమనించినట్లయితే 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పంటల నిర్వహణ (వేసవి నువ్వులు, పెసర, మినుము)**

- నమోదవుతున్నఅధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పంట దశ మరియు నేల స్వభావాన్ని బట్టి నీటి తడులు ఇచ్చుకోవాలి.
- నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో తేమ సున్నిత దశలలో పంటకు నీటి తడులు ఇవ్వాలి.

**పండ్ల తోటలు**

- నీటి వసతి అధికంగా ఉన్న ప్రాంతాలలో అదిక ఉష్ణోగ్రతలు తగ్గించడానికి తరచుగా నీరుఇవ్వాలి.
- పండ్లతోట 6 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లయితే, 150-240 లీటర్ల నీరు ఒక రోజుకి ఒక చెట్టుకి అవసరం. అవకాశం ఉన్నచోట సేంద్రీయ మల్చింగ్ తో పాటు బిందు సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

- మల్చింగ్ చేయడం వలన నేలలో తేమ ఎక్కువ కాలం నిలువ ఉండి మొక్కకు అందుబాటులో ఉంటుంది. వరి గడ్డి లేదా స్థానికంగా లభించే సేంద్రియ లేదా పాలిథిన్ షీట్లను మొక్కల మొదళ్ళ చుట్టూ కప్పాలి.
- మామిడి తోటలో ఏప్రిల్ - మే మాసంలో 1% పొటాషియం నైట్రేట్ (13-0-45) మందును 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**కూరగాయలపై అధిక ఉష్ణోగ్రత ప్రభావాన్ని తగ్గించడానికి**

- తరచుగా నీటితడులు ఇవ్వడం ద్వారా నేలలో తేమను సంరక్షిచుకోవచ్చు.
- బిందు సేద్యం చేసే పంటలలో ప్రతిరోజు అరగంట (ఉదయం మరియు సాయంత్రం) రెండుసార్లు నీటిని ఇవ్వాలి.
- 50% షేడ్ నెట్ ని ఉపయోగించడం ద్వారా పంటలపై అధిక ఉష్ణోగ్రత ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

**వేసవి నువ్వులు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నువ్వుల పంటలో కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో నువ్వుల పంటలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండిజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వెర్రి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - తెగులు ఆశించిన మొక్కలను తీసివేయాలి
  - ఈ తెగులు పచ్చదీపపు పురుగులు ద్వారా ఆశిస్తుంది. పచ్చదీపపు పురుగు నివారణకు, 2 డైమిథోయెట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వేసవి పెసర మరియు మినుము**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినిములో పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
  - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
  - పల్లాకు తెగులు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉధృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**మిరప**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
  - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సిం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తీగజాతి కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మామిడి**

- కాయ కోతకు 15 రోజుల ముందుగా నీటితడులు అందించడం నిలిపివేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 మి.లీ. లాంబ్డాసైహాలోత్రిన్ + 2.5 మి.లీ. వేపనూనె 1500 పి.పి.యం. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తరచుగా పండు ఈగ గమనించే మామిడి తోటలలో కాయ అభివృద్ధి దశ నుండి పక్వానికి వచ్చే దశలో పాటించవలసిన యాజమన్య పద్దతులు
  - తోటలను శుభ్రంగా ఉంచవలెను
  - పండు ఈగ సోకిన కాయలను / పండ్లను ఏరి నాశనం చేయాలి.
  - 10000 పి.పి. యం వేప నూనెను పిచికారి చేయాలి.
  - పండుఈగ ఎరలను (2 మి.లీ. మలాథియాన్ + 2 మి.లీ. మిథైల్ యూజినాల్ మందును లీటరు నీటికి కలిపి) ఒక్కొక్క ప్లాస్టిక్ కంటైనర్ లో 200మి.లీ. ఉంచి ఎకరాకి 6 చొప్పున చెట్టు కొమ్మలకు వ్రేలాడదీయాలి.

**కోళ్ళు**

- కోళ్ళు పొడి మరియు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగర్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి.
- కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటిదాణాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

**పశువులు**

- ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపధ్యంలో పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను మరియు తగు విధంగా నీరు మరియు మేతను అందించినట్లయితే పశువుల్లో అధిక ఉష్ణోగ్రతల వలన కలిగే ఒత్తిడి తగ్గుతుంది.
- పొడి మరియు అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXVI/33/2025

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 26.04.2025 (Saturday) TO 30.04.2025 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 38°C to 44°C and 24°C to 30°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at isolated places over different parts of the state during next five days at isolated places over Telangana. The maximum and minimum temperatures are likely to range between 38°C to 45°C and 24°C to 30°C respectively.

**Warning:**

**Day 1:** Heat wave and Warm night conditions very likely to prevail at isolated pockets in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal and Nizamabad districts of Telangana.

Heat wave conditions very likely to prevail at isolated pockets in Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Medak and Kamareddy districts of Telangana.

Warm night conditions very likely to prevail at isolated pockets in Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad and Sangareddy districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Siddipet, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy and Mahabubnagar districts of Telangana.

**Day 2:** Warm night conditions very likely to prevail at isolated pockets in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sirsilla and Karimnagar districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy and Mahabubnagar districts of Telangana.

**Day 3:** Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana.

**Day 4:** Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Bhadradri Kothagudem, Khammam, Vikarabad, Sangareddy, Medak, Kamareddy and Mahabubnagar districts of Telangana.

**Day 5:** Nil

## Weather based Agromet Advisories

- Farmers are advised to take up summer ploughing using summer showers. Due to ploughing larvae and pupae exposed to sunlight and destroys the pest and also increases the water holding capacity of the soil.
- Dig the pits for planting of Orchards and expose the pits to the sunlight it destroys the pest and

disease inoculums present in the soil.

- In view of the thunderstorms accompanied with lightening forecast, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheeps to take shelter under trees.
- In view of the thunderstorm accompanied with lightning forecast, move away from water bodies, electric poles and wires.
- In view of light to moderate rainfall forecast, transport the harvested produce (Rice, Maize, Bengalgram/Chickpea, Greengram, Blackgram, Jowar, Sunflower and Sesamum etc.,) to the safe places or cover with tarpaulins.
- In view of rainfall forecast temporarily postpone the sprayings of pesticides.

**Post Hailstorm Management Strategies**

- Collect the fallen mango fruits and transport to the market or process them into a value added products. Otherwise diseases may spread due to rottening of the fallen fruits.
- If incidence of leaf spots on fruits is noticed in mango, spray Carbendazim @ 1 g per liter of water.

**Crop Management (Summer Sesamum, Greengram, Blackgram)**

- In view of high temperature forecast, irrigate the crops based on the stage of the crop and soil type.
- Irrigate the crop at moisture sensitive stage if the available water is less.

**Orchard Management**

- Irrigate frequently under assured irrigation.
- In orchard of more than 6 years age, 150-240 litres water/day/tree is required under drip irrigation with organic mulch should be preferred.
- Mulching helps in maintaining the soil moisture for long period. Mulch the soil with paddy straw or locally available organic or inorganic material. Black polythene material would be essential to prevent excess evaporation.
- Two foliar spays of Potassium nitrate 1% (13-0-45) may also be done at an interval of 15 days during April-May.

**Vegetable crop Management**

- Irrigate the crop frequently to maintain the optimum soil moisture.
- Under drip irrigation, irrigate the vegetable crops during morning or evening hours based on the soil type.
- Use shade net of 50% to reduce the intensity of solar radiation.

**Summer Sesamum**

- Prevailing weather conditions are congenial for the incidence of Capsule Borer in Sesamum. To control spray, Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water
- The Prevailing weather conditions are favorable for Dry root rot in Sesamum. Soil drenching with Carbendazim @ 1 g/l around the infected plants.
- Prevailing weather conditions are congenial for the incidence of Phyllody in late sown Sesamum. To control,
  - Up root the affected plants.
  - Spray Dimethoate @ 2ml or Imidachloprid @ 0.3 ml per liter of water to control Jassids.

**Summer Greengram and Blackgram**

- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. If noticed, to control spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Yellow Vein Mosaic Virus in Greengram and Blackgram. If few plants affected then advised to up root the affected plants.
  - Install 10 yellow sticky traps per acre.
  - Initially advised to spray Neem oil @ 5ml per liter of water.

- To control further spread advised to spray Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.

**Brinjal**

- Prevailing weather conditions are congenial for the incidence of shoot and fruit borer. To control, install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Chillies**

- Prevailing weather conditions are congenial for the incidence of Gemini virus in chillies. To control
  - Advised to uproot the affected plants.
  - Advised to remove the weeds in and around the fields.
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Dieback and Fruit Rot in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.

**Cucurbits**

- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Fly in Cucurbits. To control, spray Malathion @ 2ml or Profenophos @ 2ml per liter of water.

**Mango**

- Stop the irrigation 15 days before harvesting of the fruits.
- Prevailing weather conditions are congenial or the incidence of Fruit Borer in Mango. To control, spray Lambdacyhalothrin @ 1 ml + Neem Oil 1500ppm @ 2.5 ml per liter of water.
- Adopt following management practices to control fruit fly (frequently) in mango orchards at fruit development stage to ripening stage.
  - Maintain clean orchards.
  - Collect and destroy the affected fruits.
  - Spray 10000 PPM Neem based oil.
  - Arrange 6 fruit fly traps per acre (Malathion 2 ml + Methyl Eugenol 2 ml per liter of water) 200 ml in each plastic container and nailed to the tree branches.

**Poultry**

- Protect the poultry birds by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers.
- Feed poultry birds with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Cattle**

- In view of high maximum temperature forecast, keep the Animals, Sheep and Goat under shade and feed the animal with proper nutrition and water reduce the heat stress on animal.
- Feed the livestock with green fodder to increase the fat content in the milk during the high maximum temperature.

Principal Scientist (Agro) & Head